# కాపీ

## కృష్ణమానస

పి. హెచ్‌డి డిగ్రీ తీసుకొన్నాక ఒక జూనియర్ కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం వచ్చింది నాకు. జూనియర్ అని సందేహించలేదు. అంటే వచ్చిన అవకాశాల్ని ఇష్టపడటం అనే మంచిబుద్ధి వల్ల కాదు. నా పి.హెచ్‌డి. అంతా చూసి కాపీయేగాబట్టి, నా విద్యార్హతలను చూసి, అనవసరంగా గొప్పగా అనుకోలేదు.

ఈ కాపీ అనేది రీసెర్చికి మాత్రమే పరిమితం కాదు. 'మా మందులూ, యంత్రాలూ కాపీ కొడుతున్నా' రని విదేశీయులగోల. 'అసలు మా దగ్గర ఉన్నవే మీరు కాపీ చేసి డెవలప్ అయ్యార'ని మనవాళ్ళ నిష్ఠూరం.

సినిమా తొందరగా పూర్తికాకపోతే వేరేవాళ్ళు కాపీ కొడతారని నిర్మాతల బాధ.






ఓ తండ్రి ఆందోళనగా అన్నాడు.

"డాక్టర్ మావాడు రూపాయి కాసు మింగాడండీ"

"ఎందుకండీ అలా గాబరా పడతారు. లక్షలు లక్షలు మింగిన గాయకులంతా హాయిగా, దర్జాగా ఉంటుంటే."

-కె.వి.మధుసూదనరావు, కాకినాడ.

ఏ సినిమా చూస్తున్నా, అంతకు ముందే చూసినట్టు ఉంటుంది అని ప్రేక్షకుల ఆరోపణ.

అనుకరణా కాపీ అనేది లేకపోతే, పసిపిల్లలు అసలు మాటలు నేర్చుకోగలరా అని కాపీ రైటర్సు 'లా' పాయింట్.

అదలా ఉంచుదాం.

నా పవిత్రమైన అధ్యాపక వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది.

అవన్నీ చిత్రమైనవే, కాని నా సమస్యలను ఎవరికి చెప్పుకుంటే ఎవరు వింటారు.

విన్నా ఆర్చేవాళ్ళా తీర్చేవాళ్ళా?

గుడిలో దేవుడి విగ్రహం ముందు చెప్పుకుంటే సినిమా టైప్ అయిపోతుంది. అందుకే దైవాల్లాంటి పాఠకులకి చెప్పుకుంటే సమంజసంగా ఉంటుంది.

నేను జాయిన్ అయిన నెల రోజులకే ఆ కాలేజీలో పరీక్షలు ప్రారంభం అయ్యాయి. నేను ఇన్విజిలేషన్ చేస్తున్నాను. నా గదిలోని పిల్లలంతా చక చకా వ్రాసేస్తున్నారు.

వారిని గమనిస్తూ కుర్చీలో కూర్చున్నాను. సన్నగా, పొడుగ్గా ఉన్న ఒక కుర్రాడికి కుండపొట్ట ఉన్నట్టుంది. నిండా పదహారేళ్ళు లేని ఒక పిల్లకు ఎత్తైన వక్ష సంపద. ఆ అమ్మాయి మాటి మాటికి పైట సర్దుకోవటం ఇదంతా చూసిన నాకు అనుమాన మొచ్చింది. వాళ్ళిద్దరినీ జాగ్రత్తగా గమనించాను. నేను రీసెర్చిలో చేసిన పనిని వాళ్ళు ఇంటర్మీడియట్‌లోనే ప్రాక్టీసు చేస్తున్నారు.

చూసీ చూడనట్టు ఊరుకుంటే సరిపోతుంది. కాని వాళ్ళ భవిష్యత్తు? అందుకే కాపీలన్నీ లాక్కుని అవతల పారేశాను.

ఉక్రోషంతో మిగిలిన పిల్లలందరూ కూడా అదే పని చేస్తున్నారని అసలు విషయం చెప్పారు వాళ్ళిద్దరూ.

చివరికి అందరి దగ్గరున్న కాపీలూ లాగేసుకున్నాను. వాళ్ళల్లో ముంత మేస్టారి పిల్లలు కూడా ఉన్నారు.

ముంత మాస్టారు అంటే ఆయన ముఖం మంతలాగా ఉంటుందని అనుకోకండి. అది ఆయన గారికి పిల్లలు పెట్టిన నిక్‌నేమ్.

ఆయన మా కాలేజీలో సినియర్ లెక్చరర్. ఆయనెప్పుడో ఒకసారి రోడ్డుమీద ముంత మసాలా తింటూ ఒక స్టూడెంట్ కళ్ళల్లో పడ్డాడు.

అంతే ఆ రోజునుండి ఆయనకు ఆపేరు వచ్చింది. అయితే నాకూ పేరు పెట్టారు పిల్లలు 'నిక్కచ్చి' అని.

ముద్దుగా 'కచ్చిసార్' అని పిలుస్తారు. అఫ్‌కోర్సు! నా వెనకాలే అనుకోండి.

అందుకే నా బిరుదు, నాకు తెలియనట్లు నటిస్తాను. నా నటన ఎక్కువకాలం సాగలేదు.

పరీక్షలు అయ్యాక క్లాస్‌రూమ్‌కి వెళ్ళాను.

బోర్డుమీద మిస్టర్ నిక్కచ్చి అని వ్రాసుంది.

వెంటనే తేరుకొని, ఆ బోర్డుమీదే కొంచెం పైన 'కాపీలు కొట్టటానికి అలవాటు పడితే మీ భవిష్యత్తు నాశనం అవుతుంది. మీ శ్రేయోభిలాషి ఇట్లు..." వరకు వ్రాశాను. 'ఇట్లు మిస్టర్ నిక్కచ్చి' అని సరిపోయే విధంగా.

ఆనాటి నుండి పిల్లలతో నాకు సాన్నిహిత్యం పెరిగింది. వారిని దారిలోకి తీసికొని రాగలిగాను. కపటం తెలియని పసివాళ్ళు విద్యార్థులు.

వాళ్ళను సక్రమమార్గంలో పెట్టటమే గురువు బాధ్యత. పిల్లలనైతే దారిలోకి తెచ్చాను కాని, ముంత మాస్టారితో లేనిపోని చిక్కులు ఎదుర్కొనవలసి వచ్చింది.

అర్థసంవత్సరం పరీక్షలు అయ్యాక దిద్దిన ఆన్సరు పేపర్లు, పిల్లలందరికీ ఇస్తున్నాను.


ఆశ్చర్యం! క్లాసులో డల్‌గా ఉండే విద్యార్థుల్లో కొందరికి చాలా మంచి మార్కులు వచ్చాయి. వాళ్ళల్లో ముంత మాస్టారి పిల్లలు కూడా ఉన్నారు.

కొంతమంది పైకి డల్‌గా కనిపించినా చాలా తెలివైన వాళ్ళుంటారు అనుకున్నాను. కాని తరువాత తెలిసింది నా అభిప్రాయం సరైంది కాదని.


వేరొక లెక్చరర్ నరేంద్ర చెప్పాడు నాకు. ముంత మాస్టారు తెలివిగా ప్రశ్న పత్రాలు చూసి, అవి ఆయన దగ్గర ఉండే ట్యూషన్ పిల్లలచేత బాగా చదివిస్తారట.

అంత పెద్ద మనిషికి ఇదేం దొంగబుద్ధి అనుకున్నాను. ఆమాటే బయటకు అన్నాను.

ఇంక నరేంద్రకు పగ్గాలు లేకుండా పోయాయి. ఆయనను విమర్శించటం, కించపరిచి మాట్లాడటం ప్రారంభించాడు. నరేంద్రకు ముంతమాస్టారంటే ఎలర్జీ. 'అదేమిటి మాస్టారు పెద్ద రచయిత కూడా కదా!




కె.బి.భార్గవాచారి, హరివరం పోస్ట్, కోవెలకుంట్ల తాలూకా, కర్నూలు జిల్లా.



ఏది?

టీచర్: మనదేశంలో బంగారం దొరికే చోటు ఏదిరా రాముా?

రాము: ఆడవారి మెడ సార్.

-ఎన్.చంద్రకాంత్,వన్నెల్.

విశాల భావాలున్న ఆయన గురించి అలా మాట్లాడకు' అన్నాను.

నరేంద్ర నన్నొక పిచ్చివాడిని చూసినట్టు చూశాడు. "అదేం గొప్పకాదు. ఆదర్శాలు వల్లించటానికే కాని పాటించటానికి కాదు. అదంతా ఒకస్టంటు. ఈయన బంధువో, స్నేహితుడో ఎడిటర్ ఒకాయన ఉన్నారు. ఆ ఎడిటర్‌గారికి, సాహిత్యంపైన అభిమానం, అంకిత భావాలుకంటే వ్యాపారధోరణే ఎక్కువ. ముంత మాస్టారి గొప్ప తనమంతా ఆయన చలవే." అని ముగించాడు నరేంద్ర.

నాకు నమ్మబుద్ధి కాలేదు. ఎందుకంటే నరేంద్ర కమ్యూనిస్టు సిద్ధాంత వాది. స్వల్ప విషయాలకి కూడా తీవ్రంగా స్పందిస్తాడు.

అయితే మాస్టారు ఓసారి నాకు తన నవల ఒకటి చదవమని ఇచ్చాడు. నాకు అది ఏమాత్రం నచ్చలేదు. అ నవల సాంఘికమో, జానపదమో, పౌరాణికమో, సైన్సో ఏదీ అర్థంకాలేదు.

ఆ నవల వలన ఏ విధమైన సామాజిక ప్రయోజనం లేదా సందేశం, కనీసం వినోదంగానీ, విజ్ఞానంగానీ లేదు.

తిరనాళ్ళల్లో రంగులరాట్నం పనిచేసే తీరు గమనించి, ఆ పరిజ్ఞానంతో భౌతికశాస్త్రాన్ని సంక్లిష్టమైన ఎలక్ట్రానిక్ సిస్టమ్ గురించి వ్రాసినట్లు అనిపించింది.

పైగా ఆ నవలనిండా చాలామంది ఆడ వాళ్ళు! వాళ్ళకి ఉండీలేనట్లు ఉండే బట్టలు, అవికూడా చీటికీ మాటికీ తీసివేయడం వంటి సందర్భాలు ఉన్నాయి.

సంకుచితం, మానవత్వం, సౌందర్యం అనే పదాలు వాడటమేగానీ, శృంగార భావనల అద్భుత చిత్రీకరణగానీ, మానవత్వపు విలువలు ప్రతిబింబించే సజీవపాత్రల నిర్మాణంతో రసవత్తరమైన కథాగమనం గానీ ఆ నవలలో లేదు. అంతకుముందే వ్రాయబడ్డ గొప్పనవలలకు, చేతకాని అనుకరణలాగా ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే 'చూసిరాత'.

మర్నాడు మాస్టారు, నవల ఎలా ఉందోయ్" అని అడిగారు నన్ను.

అంత పెద్దాయన్ని చిన్న బుచ్చటం ఎందుకని "చాలా బాగుంది సార్. మీకు చాలా నాలెడ్జి ఉంది." అన్నాను. కానీ అదే నా బుద్ధి తక్కువ తనం అయింది. నేను ప్రదర్శించిన ఆకాస్త కపటం వలన తరువాత ఎంతో అంతర్మథనాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది.

నా పొగడ్తకి ఐసే అయిన మాస్టారు నన్ను అప్పటి నుండి ప్రత్యేక అభిమానంతో చూడసాగారు.

ఆయన ఏమి చెప్పినా కాదనలేని బలహీనతకు దిగజారిపోయాను. ఆయన పద్ధతులు నాకు నచ్చవు. కాని ఆయన నామీద చూపించే అభిమానం మాత్రం నిష్కల్మషం.

నాకు ఇంటర్మీడియట్ బోర్డు నుండి పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రం తయారుచేయమని వచ్చింది. అప్పట్లో ఈ విధానం అలా ఉండేది. నాకు అవకాశం వచ్చింది. చుట్టం చూపుగా మా ఇంటికి వచ్చిన మాస్టారు నేను తయారు చేసిన పేపరు స్వతంత్రంగా అడిగిమరీ చూశారు.

నాకు ఆయన చేసిన పని నచ్చలేదు. ఎందుకంటే, ఆయన పిల్లలుకూడా అదే పరీక్ష వ్రాయబోతున్నారు.

నరేంద్రలాగా ఖచ్చితంగా ప్రవర్తించి. అభ్యంతరం తెలియచేస్తే ఆయన నామీద ఎదురుదాడి చేయవచ్చు.


ఆయనకు ఎంత లౌక్యం ఉందో నాకూ నా పద్ధతులపైన అంత నమ్మకమూ ఉంది. అందుకే ఆయన వెళ్ళిపోయిన తరువాత పేపరంతా మార్చేసి, కొత్తవి తయారుచేసి, బోర్డుకి పంపేశాను.

తరువాత పరీక్షలూ, ఆ తరువాత ఫలితాలు వచ్చాయి. మా కాలేజీ పిల్లలలో చాలామందికి మంచి మార్కులు వచ్చాయి.

మాస్టారు గారి పిల్లలకు కూడా కొన్ని పేపర్లలో హైసెకండ్‌క్లాసు మార్కులు వచ్చాయి. కాని నా సబ్జెక్టులో మాస్టారి పిల్లలు తప్పారు.

మాస్టారు తన చూచికాపీ మనస్తత్వంతో వారిని తప్పుదారి పట్టించారు. లేకపోతే వాళ్ళు అన్ని ప్రశ్నలూ చదువుకొనేవారు. కనీసం పాస్ అయి ఉండే వాళ్ళు. ఇప్పటికీ నాకు సమాధానం సరిగా దొరకని ప్రశ్నలు ఏమిటంటే, నేను విద్యార్థులనెవరినైనా మోసం చేశానా? లేక మాస్టారుని మోసం చేశావా? లేక మాస్టారు తనకు తానే మోసం చేసుకొన్నారా? కాని ఒక్కమాట మాత్రం నిజం - పిల్లలని మాస్టారు మోసం చేశారు.

★




శ్రీమతి బి.ఉమాభాస్కర్, డిఎన్ఎస్ఎఫ్‌సి స్టోర్స్, ఎల్.పి.జి.వింగ్, శక్కర్‌నగర్,బోధన్-503 180.